**భారతీయ రిజర్వు బ్యాంకు**

**కేంద్ర కార్యాలయం**

**బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు అభివృద్ధి విభాగం**

**సెంటర్-1, వరల్డ్ ట్రేడ్ సెంటర్**

**కఫె పరేడ్, కొలాబ, ముంబాయి-400 005**

డిబిఒడి. డిఐఆర్. బిసి. 158/13.03.00/2001 ఏప్రిల్ 1, 2000

వాణిజ్య బ్యాంకులన్నిటికీ

(ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులతో సహా)

మహాశయా,

**డిపాజిట్ల మీద వడ్డీ రేట్లు**

1. ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, మా ఆదేశం డిబిఒడి. నం. డిఐఆర్.బిసి. 151/సి. 347/85, తేది. డిసెంబర్ 27,1985 చూడండి.
2. ప్రవాస (విదేశీ) ఖాతాల పథకం పరిధిలోని సేవింగ్స్ డిపాజిట్ల మరియు దేశీయ సాధారణ ప్రవాస సేవింగ్ డిపాజిట్ల వడ్డీ రేటును ఏప్రిల్ 1, 2000 నుంచి సంవత్సరానికి 4.5 శాతం నుంచి 4.0 శాతానికి అంటే 0.5 శాతం తగ్గించాలని నిర్ణయించడమైంది.
3. ఈ విషయంలో ఎప్పటికప్పుడు జారీ చేసిన ఇతర సూచనలన్ని మార్పులేకుండా కొనసాగుతాయి.
4. సవరణ ఆదేశం డిబిఒడి.సం. డిఐఆర్.బిసి. 157/13.03.00/2000 తేది ఏప్రిల్ 1, 2000 జతపరచడమైంది.
5. సూచనల మాన్యువల్ నం. 1 భాగం - 1, అధ్యాయం 9 కి ప్రస్తుతం ఉన్న అనుబంధాన్ని స్లిప్ - 13 ప్రకారం సవరించాలి.
6. ఈ లేఖ ముట్టినట్లు తెలియజేయండి.

మీ విశ్వసనీయుడు

(పి.వి. సుబ్బారావు)

చీఫ్ జనరల్ మేనేజర్

జతపరచినది : పైన పేర్కొన్నవి

---------------------------------------------------

డిబిఒడి సం. డిఐఆర్. బిసి. 157/13.03.00/2000 ఏప్రిల్ 1, 2000

**డిపాజిట్ల మీద వడ్డీ రెట్లు**

1. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 సెక్షన్ 21, సెక్షన్ 35-ఎ ద్వారా మరియు ఆదేశం డిబిఒడి సం. డిఐఆర్. బిసి. 151/సి.347/85, తేది డిసెంబర్ 27, 1985 సవరణలో సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని భారతీయ రిజర్వు బ్యాంకు, ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఆ విధంగా చేయడం అవసరమనీ, ఉపయోగకరమనీ, సంతృప్తి చెందిన మీదట ప్రవాసీ (విదేశీ) ఖాతాల పథకం పరిధిలోని సేవింగ్స్ డిపాజిట్‌లతో సహా దేశీయ, సాధారణ ప్రవాస సేవింగ్స్ డిపాజిట్ల మీద వడ్డీ రేటు, ఏప్రిల్ 1, 2000 నుంచి సంవత్సరానికి 4.0 శాతంగా ఉండాలని ఆదేశించింది.
2. తదనుగుణంగా, ఆదేశం డిబిఒడి.సం. డిఐఆర్. బి.సి. 151/సి. 347/85, తేది డిసెంబర్ 27, 1985కు చెందిన అనుబంధం 1, అనుబంధం , 2 లను సవరించవలసి ఉంటుంది. మిగిలిన నిబంధనలన్ని మార్పు లేకుండా కొనసాగుతాయి.

(జి.పి. మునియప్పన్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

-----------------------------------------

స్లిప్ - 13

సూచనల మాన్యువల్ అధ్యాయం 9,

డిబిఒడి, డిబిఎస్, ఐఇసిడి

డిఐఆర్.బి.సి. 157/2000

**అనుబంధం**

(అనుబంధం-2కి)

డిపాజిట్ల మీద వడ్డీ రేటు

(దేశీయ, ఎన్ఆర్ఒ, ఎన్ఆర్ఇ డిపాజిట్లు)

| ఖాతావర్గం | సంవత్సరానికి శాతం |
|---|---|
| 1. కరెంట్ | లేదు |
| 2. సేవింగ్స్ | 4.0 |
| 3. టర్మ్ డిపాజిట్లు | ఉచితం |
| 15రోజులు అంతకన్న ఎక్కువ | |

ఎన్ఆర్ఇ డిపాజిట్లకు కనీస పరిపక్వత 6 నెలలు